ఎస్ఐ కొలువులకు మీరు సిద్ధమేనా?

తెలుగు రాష్ట్రాల యువత ఎక్కువ మంది ఆసక్తి చూపే కొలువుల్లో ఖాకీ పోస్టులదే పైచేయి. ఇప్పుడు వీరికి కేంద్రంలో ఎస్ఐ ఉద్యోగానికి పోటీపడే అవకాశమొచ్చింది. కేంద్ర సాయుధ దళాలైన బీఎస్ఎఫ్, సీఆర్పీఎఫ్, ఎస్ఎస్బీ, సీఐఎస్ఎఫ్ లతోపాటు దిల్లీ పోలీస్ విభాగంలో ఎస్ఐ పోస్టుల భర్తీకి స్టాఫ్ సెలక్షన్ కమిషన్ ప్రకటన వెలువడింది. అన్ని విభాగాల్లోనూ 4187 ఖాళీలున్నాయి. డిగ్రీ విద్యార్హతతో వీటికి పోటీ పడొచ్చు. పరీక్ష, పీఎస్టీ, పీఈటీ, వైద్య పరీక్షలతో నియామకాలుంటాయి. శిక్షణ అనంతరం విధుల్లోకి తీసుకుంటారు. మొదటి నెల నుంచే రూ.60 వేలకు పైగా వేతనం అందుకోవచ్చు!

సెంట్రల్ ఆర్మ్డ్ పోలీస్ ఫోర్సెస్ (సీఏపీఎఫ్)లతోపాటు దిల్లీ పోలీస్ విభాగంలో సబ్ ఇన్‌స్పెక్టర్ల ఖాళీల భర్తీకి స్టాఫ్ సెలక్షన్ కమిషన్ దాదాపు ఏటా ప్రకటన విడుదల చేస్తుంది. ఇందులో ఉత్తీర్ణులైనవాళ్లు.. బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్ (బీఎస్ఎఫ్), సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ (సీఆర్పీఎఫ్), ఇండో టిబెటన్ బోర్డర్ పోలీస్ ఫోర్స్ (ఐటీబీపీఎఫ్), సశస్త్ర సీమాబల్ (ఎస్ఎస్బీ), సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ (సీఐఎస్ఎఫ్)ల్లో ఎందులోనైనా, దేశంలో ఎక్కడి నుంచైనా విధులు నిర్వర్తించవచ్చు. దిల్లీ పోలీస్ విభాగంలో ఎస్ఐ అవకాశం వచ్చినవారు దిల్లీ పరిధిలోనే కొనసాగవచ్చు.

ఏ విభాగంలో అవకాశం వచ్చినప్పటికీ వేతనం, ప్రోత్సాహకాలు అందరికీ ఒకేలా ఉంటాయి. వీరికి లెవెల్-6 జీతం అందుతుంది. అంటే రూ.35,400 మూలవేతనం, దీనికి డీఏ, హెచ్ఆర్ఏ, ఇతర ప్రోత్సాహకాలు అదనం. అన్నీ కలిపి మొదటి నెల నుంచే వీరు రూ.60 వేలకు పైగా పొందవచ్చు. 10-15 ఏళ్ల సర్వీస్‌తో ఇన్‌స్పెక్టర్ హోదాకు, అనంతరం అనుభవం, ప్రతిభ ప్రాతిపదికన అసిస్టెంట్ కమాండెంట్, డిప్యూటీ కమాండెంట్, కమాండెంట్, సీనియర్ కమాండెంట్ స్థాయికి చేరుకోవచ్చు. ఈ పోస్టులకు సొంత రాష్ట్రంలో విధులు నిర్వర్తించే అవకాశం తక్కువ. ఇదొక్కటే ప్రతికూలత.

ఎంపిక

ముందు ఆన్‌లైన్ పరీక్ష నిర్వహిస్తారు. ఇందులో ప్రతిభ చూపిన వారికి దేహదార్ఢ్య పరీక్షలు ఉంటాయి. వీటిలో విజయవంతులైనవారికి పేపర్-2 రాయడానికి అవకాశమిస్తారు. పేపర్-1, 2 రెండింటిలోనూ వచ్చిన మార్కులు కలిపి మెరిట్, రిజర్వేషన్ ప్రకారం అర్హులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తారు. అందులో ఎలాంటి సమస్యలూ లేనివారికి మెరిట్, ఎంచుకున్న ప్రాధాన్యం ప్రకారం సంబంధిత విభాగాల్లో శిక్షణకు తీసుకుంటారు. దాన్ని విజయవంతంగా పూర్తిచేసుకున్నవారు విధుల్లో కొనసాగుతారు.

పరీక్ష

ప్రశ్నపత్రం 200 మార్కులకు ఉంటుంది. ప్రతి ప్రశ్నకు ఒక మార్కు. జనరల్ ఇంటలిజెన్స్ అండ్ రీజనింగ్, జనరల్ నాలెడ్జ్ అండ్ జనరల్ అవేర్‌నెస్, క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్, ఇంగ్లిష్ కాంప్రహెన్షన్ వీటిలో ఒక్కో విభాగం నుంచి 50 ప్రశ్నలు వస్తాయి. పరీక్ష వ్యవధి 2 గంటలు. సెక్షన్ల వారీ కటాఫ్ ఉంది. ఇంగ్లిష్ లాంగ్వేజ్ అండ్ కాంప్రహెన్షన్ నుంచి 200 మార్కులకు పేపర్-2 నిర్వహిస్తారు. పరీక్ష వ్యవధి 2 గంటలు. ప్రతి ప్రశ్నకు ఒక మార్కు చొప్పున 200 ప్రశ్నలు వస్తాయి. రెండు పేపర్లలోనూ తప్పు సమాధానానికి పావు మార్కు చొప్పున తగ్గిస్తారు. పరీక్షలో అర్హతకు ప్రతి పేపర్‌లోనూ జనరల్ అభ్యర్థులు 30 శాతం, ఓబీసీ, ఈడబ్ల్యూఎస్ 25 శాతం, ఎస్సీ, ఎస్టీలు 20 శాతం మార్కులు పొందాలి. అర్హుల జాబితా నుంచి విభాగాల వారీ మెరిట్, రిజర్వేషన్ల ప్రకారం తర్వాతి దశకు ఎంపిక చేస్తారు. ఎన్‌సీసీ సీ సర్టిఫికెట్ ఉంటే 10, బీ ఉన్నవారు 6, సీతో 4 మార్కులు అదనంగా పొందవచ్చు.

పీఈటీ

పురుషులు వంద మీటర్ల దూరాన్ని 16, మహిళలు 18 సెకన్లలో చేరుకోవాలి. 1.6 కి.మీ. పరుగును పురుషులు 6.5 నిమిషాల్లో, 800 మీటర్లను మహిళలు 4 నిమిషాల్లో పూర్తిచేయాలి. పురుషులు 3 ప్రయత్నాల్లో ఒక్కసారైనా 3.65 మీటర్ల దూరానికి దూకాలి. మహిళలు 3 ప్రయత్నాల్లో కనీసం ఒకసారి 2.7 మీటర్ల దూరం అధిగమించాలి. హైజంప్‌లో పురుషులు 1.2 మీటర్ల ఎత్తుకు 3 ప్రయత్నాల్లో ఒకసారైనా ఎగరాలి. మహిళలు 0.9 మీటర్ల ఎత్తుకు చేరుకోవాలి. పురుషులు షాట్‌పుట్ 3 ప్రయత్నాల్లో 16 ఎల్‌బీఎస్ (సుమారు 7.257 కి.గ్రా.) గుండును 4.5 మీ. దూరానికి విసరాలి. మహిళలకు షాట్‌పుట్ మినహాయించారు. పీఈటీకి మార్కులు లేనప్పటికీ, నిర్దేశిత లక్ష్యాలు పూర్తిచేస్తేనే పేపర్-2కు అవకాశం ఉంటుంది.

ఏ విభాగంలో ఏవి?

జనరల్ ఇంటలిజెన్స్ అండ్ రీజనింగ్: క్లాసిఫికేషన్, ఎనాలజీ, డేటా సఫిషియన్సీ, పజిల్స్, ఆల్ఫబెట్స్ (వర్డ్ టెస్ట్), వెన్ డయాగ్రామ్స్, సిరీస్, డైరెక్షన్ అండ్ డిస్టెన్స్, మిస్సింగ్ నంబర్, కోడింగ్ డీకోడింగ్, ఆర్డరింగ్ అండ్ ర్యాంకింగ్ అంశాలను చదవాలి.

జనరల్ నాలెడ్జ్ అండ్ జనరల్ అవేర్‌నెస్: సైన్స్ అండ్ టెక్నాలజీ, వర్తమాన వ్యవహారాలు (జాతీయ, అంతర్జాతీయ), హిస్టరీ, జాగ్రఫీ, ఎకానమీ, పాలిటీలకు ఎక్కువ ప్రాధాన్యం.

క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్: డేటా ఇంటర్ప్రెటేషన్, ట్రిగనోమెట్రీ, సింప్లిఫికేషన్, రేషియో అండ్ ప్రపోర్షన్స్, జామెట్రీ, ఆల్జీబ్రా, ప్రాఫిట్ అండ్ లాస్, మెన్సురేషన్, సింపుల్ అండ్ కాంపౌండ్ ఇంట్రెస్ట్, స్పీడ్, టైమ్ అండ్ డిస్టెన్స్, మిక్స్చర్ ప్రాబ్లమ్స్, నంబర్ సిస్టమ్ బాగా చదవాలి.

ఇంగ్లిష్ కాంప్రహెన్షన్: వొకాబ్యులరీ (క్లోజ్ టెస్ట్, సిననిమ్స్, యాంటనిమ్స్, స్పెల్లింగ్, ఇడియమ్ మీనింగ్), ఇంగ్లిష్ గ్రామర్ (ఎర్రర్ స్పాటింగ్, ఫ్రేజ్ రీప్లేస్‌మెంట్, యాక్టివ్ - పాసివ్ వాయిసెస్, డైరెక్ట్ - ఇండైరెక్ట్ స్పీచ్), రీడింగ్ కాంప్రహెన్షన్‌ల నుంచి ప్రశ్నలు వస్తాయి.

సన్నద్ధత సూత్రాలు

- ప్రకటనలోని సిలబస్ వివరాలు క్షుణ్ణంగా పరిశీలించాలి. ఎస్ఐ పోస్టులకు సన్నద్ధమవుతున్నవారు ఈ పరీక్షను సులువుగానే ఎదుర్కోగలరు.
- తొలిసారి రాస్తున్నవారు ప్రాథమికాంశాల నుంచి సన్నద్ధత ప్రారంభించాలి. ప్రతి విభాగం నుంచీ రోజూ ఒక్కో అంశాన్ని చదివి, అందులో వీలైనన్ని మాదిరి ప్రశ్నలు సాధన చేయాలి.
- ప్రతి విభాగంలోనూ అన్ని అంశాల నుంచీ ప్రశ్నలు వస్తున్నాయి. అందువల్ల సిలబస్ మొత్తం చదవడం తప్పనిసరి. ఎక్కువ ప్రశ్నలు వస్తోన్న అంశాలపై శ్రద్ధ వహించాలి. ఇలాంటి వాటికి అధిక సమయం కేటాయించి, వీలైనన్ని మాదిరి ప్రశ్నలు సాధించాలి.
- పాత ప్రశ్నపత్రాలను నిశితంగా గమనించాలి. వీటి ద్వారా.. ప్రశ్నలు ఏ స్థాయిలో వస్తున్నాయి, సన్నద్ధత ఎలా ఉంది, ఏ అంశాలు మరింత లోతుగా అధ్యయనం చేయాలి, వేటికి ఎంత సమయం కేటాయించాలో స్పష్టత వస్తుంది.
- పరీక్షకు ముందు కనీసం 10 నమూనా పరీక్షలు రాయాలి. జవాబులు సరిచూసుకుని, తప్పులు జరుగుతోన్న విభాగాల్లో అధ్యయనం కొనసాగించి, మెరుగుపడాలి. ముందు పరీక్షకు, తర్వాత పరీక్షకు మార్కుల్లో పురోగతి ఉండేలా చూడాలి. తప్పులు పునరావృతం కాకుండా చూసుకుంటే సన్నద్ధత సరైన మార్గంలో ఉన్నట్లే.
- సెక్షన్లవారీ కటాఫ్‌లు ఉన్నాయి. కాబట్టి ప్రతి విభాగంలోనూ కనీస మార్కులు పొందడానికి తొలి ప్రాధాన్యం ఇవ్వాలి. కష్టమైన విభాగాలకు అదనపు సమయాన్ని కేటాయించుకోవాలి.
- మొదట పేపర్-1ను ప్రాధాన్యంతో చదవాలి. ఈ పరీక్ష తర్వాత ఉన్న వ్యవధిని ఫిజికల్ టెస్టులు, పేపర్-2 కోసం వెచ్చించాలి.
- పేపర్-2 మొత్తం ఆంగ్ల విభాగం నుంచే ఉంటుంది. ఇందులో సాధించిన మార్కులు విజయాన్ని నిర్ణయిస్తాయి. అందువల్ల దీనికి అధిక ప్రాధాన్యం ఇచ్చి పట్టు పెంచుకోవాలి.
- జవాబులు గుర్తించడానికి ఎక్కువ సమయం అవసరమయ్యే ప్రశ్నలు ఆఖరులో సమయం మిగిలితే సాధించాలి. ఎలిమినేషన్ టెక్నిక్ ఉపయోగపడుతుంది.
- రుణాత్మక మార్కులు ఉన్నందున తెలియనివి వదిలేస్తేనే నష్టం జరగకుండా ఉంటుంది.
- వర్తమాన వ్యవహారాల్లో విజయానికి ఆగస్టు 2023 నుంచి వివిధ రంగాల్లో జాతీయం, అంతర్జాతీయంగా జరుగుతోన్న ముఖ్య పరిణామాలను నోట్సు రాసుకోవాలి. అవార్డులు, పుర స్కారాలు, వార్తల్లో వ్యక్తులు, నియామకాలు, పుస్తకాలు-రచయితలు, తాజా పరిశోధనలు, క్రీడలు, ప్రాదేశిక రక్షణ, పోలీస్ వ్యవస్థ, సైబర్ సెక్యూరిటీ అంశాలు బాగా చదవాలి.
- ప్రతి విభాగానికీ ఒకటి చొప్పున ఏదైనా మంచి పుస్తకాన్ని తీసుకుని, దాన్నే బాగా సాధన చేయాలి.

ముఖ్య సమాచారం

ఖాళీలు: 4187. వీటిలో సీఏపీఎఫ్‌ల్లో 4001 ఉన్నాయి. విభాగాల వారీ.. సీఐఎస్ఎఫ్ 1597, సీఆర్పీఎఫ్ 1172, బీఎస్ఎఫ్ 892, ఐటీబీపీ 278, ఎస్ఎస్బీ 62. దిల్లీ పోలీస్.. పురుషులకు 125, మహిళలకు 61. (దిల్లీ పోలీస్ పురుషుల విభాగంలో ఖాళీలకు పోటీ పడేవారికి ఎల్ఎంవీ (మోటార్ సైకిల్ అండ్ కార్) లైసెన్స్ తప్పనిసరి.

అర్హత: ఏదైనా డిగ్రీ.

వయసు: ఆగస్టు 1, 2024 నాటికి 25 ఏళ్ల లోపుండాలి. ఎస్సీ, ఎస్టీలకు ఐదేళ్లు; ఓబీసీలకు మూడేళ్ల గరిష్ఠ వయసు మినహాయింపు.

శారీరక ప్రమాణాలు: పురుషులు 170, మహిళలు 157 సెం.మీ. ఎత్తు ఉండాలి. ఎస్టీలైతే పురుషులు 162.5, మహిళలు 154 సెం.మీ. ఉన్నా చాలు. ఊపిరి పీల్చిన తర్వాత కనీసం 85 సెం.మీ, పీల్చక ముందు 80 సెం.మీ. ఛాతీ విస్తీర్ణం పురుషులకు ఉండాలి.

ఆన్‌లైన్ దరఖాస్తులు: మార్చి 28 రాత్రి 11 గంటల వరకు స్వీకరిస్తారు.

ఫీజు: రూ.వంద. మహిళలు, ఎస్సీ, ఎస్టీలకు మినహాయించారు.

కంప్యూటర్ బేస్డ్ పరీక్షలు: మే 9, 10, 13 తేదీల్లో. **వెబ్‌సైట్:** https://ssc.nic.in/

నోటీస్ బోర్డు

ప్రభుత్వ ఉద్యోగాలు

బెల్‌లో ప్రాజెక్టు ఇంజినీర్‌లు

బెంగళూరులోని భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ - తాత్కాలిక ప్రాతిపదికన 21 పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- ప్రాజెక్టు ఇంజినీర్ -I: 06
- ప్రాజెక్టు ఇంజినీర్ -I: 02
- ప్రాజెక్టు ఇంజినీర్ -I: 02
- ట్రైనీ ఇంజినీర్ -I: 06
- ట్రైనీ ఇంజినీర్ -I: 05

అర్హత: పోస్టులను అనుసరించి సంబంధిత విభాగంలో బీఈ, బీటెక్‌తో పాటు పని అనుభవం.

వయసు: 28 సంవత్సరాలు మించరాదు.

వేతనం: నెలకు రూ.40,000- రూ.55,000

దరఖాస్తుకు చివరి తేదీ: 23-03-2024

వెబ్‌సైట్: https://bel-india.in/

ఐటీడీసీలో అసిస్టెంట్ మేనేజర్‌లు

భారత టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్.. ఒప్పంద ప్రాతిపదికన కింది విభాగాల్లో 22 అసిస్టెంట్ మేనేజర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

1. **అసిస్టెంట్ మేనేజర్:** 06 2. **షెఫ్:** 03
3. **అసిస్టెంట్ మేనేజర్ (ఈవెంట్స్):** 02
4. **అసిస్టెంట్ మేనేజర్ (సివిల్):** 03
5. **అసిస్టెంట్ మేనేజర్ (ఈ అండ్ ఎం):** 03
6. **అసిస్టెంట్ మేనేజర్ (లీగల్):** 01
7. **అసిస్టెంట్ లెక్చరర్స్:** 04

అర్హత: లా డిగ్రీ, హోటల్ మేనేజ్‌మెంట్‌లో డిప్లొమా, హాస్పిటాలటీ అండ్ హోటల్ అడ్మినిస్ట్రేషన్/ మేనేజ్‌మెంట్, ఎలక్ట్రికల్/ మెకానికల్ ఇంజినీరింగ్‌లో డిగ్రీతో పాటు సంబంధిత పని అనుభవం.

వయసు: 30 ఏళ్లు. అసిస్టెంట్ మేనేజర్ (లీగల్) పోస్టుకు 32 ఏళ్లు మించరాదు.

వేతనం: 6,00,000/సంవత్సరానికి.

దరఖాస్తు ఫీజు: రూ. 500. ఎస్సీ/ఎస్టీ/ దివ్యాంగ అభ్యర్థులకు ఫీజులో మినహాయింపు ఉంటుంది.

ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 14-03-2024.

వెబ్‌సైట్: https://itdc.co.in/

తాజా ఇంటర్న్‌షిప్‌లు

ఫీల్డ్ సేల్స్

సంస్థ: గోమెకానిక్
ప్రదేశాలు: హైదరాబాద్, దిల్లీ, ముంబయి, బెంగళూరు
స్టైపెండ్: నెలకు రూ.10,000
దరఖాస్తు గడువు: మార్చి 18
అర్హతలు: సేల్స్ నైపుణ్యం
internshala.com/i/a56a49

హైదరాబాద్‌లో

వీడియోగ్రఫీ

సంస్థ: ఎనోజి డిజిటల్ మార్కెటింగ్ ఏజెన్సీ
స్టైపెండ్: నెలకు రూ.10,000
దరఖాస్తు గడువు: మార్చి 14
అర్హతలు: అడోబ్ ఇలస్ట్రేటర్, ఫొటోషాప్, ప్రీమియర్ ప్రో, వీడియో ఎడిటింగ్, వీడియో మేకింగ్ నైపుణ్యాలు
internshala.com/i/8d354b

వేర్‌హౌస్ మేనేజ్‌మెంట్

సంస్థ: ది అఫర్డబుల్ ఆర్గానిక్ స్టోర్
స్టైపెండ్: నెలకు రూ.8,000-12,000
దరఖాస్తు గడువు: మార్చి 14
అర్హతలు: ఎఫెక్టివ్ కమ్యూనికేషన్, హిందీ, తెలుగు మాట్లాడం, ఎంఎస్-ఆఫీస్ నైపుణ్యం
internshala.com/i/e2f8a8

క్రియేటివ్ డిజైన్

సంస్థ: జోడో
స్టైపెండ్: నెలకు రూ.15,000
దరఖాస్తు గడువు: మార్చి 17
అర్హతలు: క్రియేటివ్ రైటింగ్, డిజైన్ థింకింగ్, ఎఫెక్టివ్ కమ్యూనికేషన్, ఇంగ్లిష్ మాట్లాడటం, రాయడం, వీడియో మేకింగ్ నైపుణ్యాలు
internshala.com/i/352f0a

యూనిగ్రాడ్ ఎడ్యు

I. గ్రాఫిక్ డిజైన్

స్టైపెండ్: నెలకు రూ.7,000
దరఖాస్తు గడువు: మార్చి 17
అర్హతలు: అడోబ్ ఇలస్ట్రేటర్, ఫొటోషాప్
internshala.com/i/763bac

2. డిజిటల్ మార్కెటింగ్

స్టైపెండ్: నెలకు రూ.4,000-7,000
దరఖాస్తు గడువు: మార్చి 18
అర్హతలు: ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, సోషల్ మీడియా మార్కెటింగ్, ఎస్ఈఓ నైపుణ్యాలు
internshala.com/i/9e9b7e

రిలేషన్‌షిప్ మేనేజ్‌మెంట్

సంస్థ: సియాండ్
స్టైపెండ్: నెలకు రూ.2,000
దరఖాస్తు గడువు: మార్చి 18
అర్హతలు: రిలేషన్‌షిప్ మేనేజ్‌మెంట్ నైపుణ్యం ఉన్న విద్యార్థులు
internshala.com/i/07adc5

ఫ్రెషర్లకు డిమాండ్ పెరిగింది!

ఈమధ్య జాబ్ మార్కెట్ అంతగా ఆశాజనకంగా లేని విషయం తెలిసిందే. కొత్తగా చదువులు పూర్తి చేసుకుని ఉద్యోగాలకు ప్రయత్నిస్తున్నవారికి ఇబ్బందులు ఎదురవుతున్నాయి. కానీ తాజా నివేదికల ప్రకారం ఈ పరిస్థితిలో కాస్త మార్పులు వచ్చాయి. వీటి ప్రకారం.. రిటెయిల్, హెల్త్‌కేర్, మాన్యుఫాక్చరింగ్, ఇతర రంగాల్లో తాజాగా కోర్సులు పూర్తిచేసినవారిని తీసుకుంటున్నారు.

ప్రముఖ ఎడ్‌టెక్ సంస్థ టీమ్‌లీజ్.. తన తాజా 'కెరియర్ ఔట్‌లుక్' నివేదికలో ఈ వివరాలు తెలియజేసింది. గత ఏడాదితో పోలిస్తే ఈసారి ఫ్రెషర్లను ఉద్యోగాల్లోకి తీసుకునే ట్రెండ్ దాదాపు 6 శాతం పెరిగినట్లుగా ఇందులో ఉంది. మొత్తంగా అన్ని రంగాల్లో ఫ్రెషర్లను ఉద్యోగాల్లోకి తీసుకోవడం 79.3 శాతానికి పెరిగింది. ఈ విషయానికి సంబంధించి ఈ-కామర్స్ - టెక్నాలజీ స్టార్టప్స్ (55 శాతం), ఇంజినీరింగ్ - ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ (53 శాతం), టెలి కమ్యూనికేషన్స్ (50 శాతం) రంగాల్లో కాస్త పెరుగుదల కనిపించింది. నగరాల విషయం చూస్తే.. ఇలాంటి అవకాశాలు అందించడంలో బెంగళూరు 69 శాతం వాటాతో ముందంజలో ఉంది. తర్వాతి స్థానాల్లో ముంబయి (58 శాతం), చెన్నై (51 శాతం), దిల్లీ (45 శాతం) ఉన్నాయి. కొత్తగా వచ్చేవారికి కంపెనీల్లో డిమాండ్ ప్రస్తుతం 68 శాతం వద్ద ఉంది. ఇది గతం కంటే 3 శాతం అధికం.

ఈ నివేదికలో మరో ముఖ్యమైన విషయం- ఫ్రెషర్లు ఉద్యోగావకాశాల్లో జెన్ ఏఐ ప్రభావం. ఇది హ్యూమన్-ఏఐ అనుబంధంతో మరింత పరిణామం చెందుతోందన్న విషయాన్ని ఈ నివేదిక గుర్తించింది. దీనిద్వారా సాఫ్ట్‌వేర్ డెవలపర్స్, టెక్నికల్ రైటర్స్, లీగల్ అసిస్టెంట్స్, మార్కెట్ రిసెర్చ్ అనలిస్ట్, గ్రాఫిక్ డిజైనర్స్ వంటి ఉద్యోగాలు ప్రభావితం కాబోతున్నాయి. మొత్తంగా నిపుణుల అభిప్రాయం ప్రకారం.. కొంతకాలంగా మార్కెట్ పరిస్థితి బాగుండక తగ్గిన నియామకాలు ప్రస్తుతం ఊపందుకున్నాయి. దేశీయ మార్కెట్ స్థిరంగా నిలబడటం, ఇక్కడి వారి ప్రతిభపై కంపెనీలకు నమ్మకం కుదరడం కూడా ఇందుకు కారణాలుగా తెలుస్తోంది. మరో నాలుగైదు నెలల వరకూ ఈ ట్రెండ్ ఇదే విధంగా కొనసాగవచ్చని వారి అంచనా. అందువల్ల ఈలోగా అభ్యర్థులు ప్రయత్నాలను ముమ్మరం చేసుకుంటే అనుకున్న కొలువులు సాధించవచ్చు.

మాంగనీస్ ఓర్ ఇండియాలో ట్రెయినీలుగా అవకాశం

మినీరత్న ప్రభుత్వ రంగ సంస్థ నాగ్‌పుర్‌లోని 'మాంగనీస్ ఓర్ ఇండియా లిమిటెడ్ (ఎంఓఐఎల్)'.. 44 గ్రాడ్యుయేట్ ట్రెయినీ, మేనేజ్‌మెంట్ ట్రెయినీ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. కంప్యూటర్ ఆధారిత పరీక్ష, ఇంటర్వ్యూల ద్వారా అభ్యర్థులను ఎంపిక చేస్తారు.

మైనింగ్, మెకానికల్, ఎలక్ట్రికల్, జియాలజీ, ప్రాస్పెక్టింగ్, మెటీరియల్స్, కాంట్రాక్ట్ మేనేజ్‌మెంట్, పర్సనల్, ఫైనాన్స్, సర్వే విభాగాల్లో ఖాళీలు ఉన్నాయి. మొత్తం 44 పోస్టుల్లో.. జనరల్‌కు 25, ఈడబ్ల్యూఎస్‌లకు 04, ఎస్సీలకు 06, ఎస్టీలకు 02, ఓబీసీ (ఎన్‌సీఎల్)లకు 07 కేటాయించారు.

21.03.2024 నాటికి గ్రాడ్యుయేట్ ట్రెయినీ/ మేనేజ్‌మెంట్ ట్రెయినీ అభ్యర్థులకు 30 సంవత్సరాలు, మేనేజర్ (సర్వే) పోస్టుకు 35 సంవత్సరాలు మించకూడదు. గరిష్ఠ వయసులో ఓబీసీలు, ఎక్స్-సర్వీస్‌మెన్‌కు 3 ఏళ్లు, ఎస్సీ/ ఎస్టీలకు 5 ఏళ్లు, పీడబ్ల్యూబీడీ అభ్యర్థులకు 10-15 ఏళ్ల సడలింపు ఉంటుంది.

దరఖాస్తు ఫీజు జనరల్/ ఈడబ్ల్యూఎస్/ ఓబీసీ (ఎన్‌సీఎల్) అభ్యర్థులకు రూ.590. ఎస్సీ/ ఎస్టీ/ పీడబ్ల్యూబీడీ/ ఎక్స్-సర్వీస్‌మెన్/ ఎంఓఐఎల్ ఉద్యోగులకు ఫీజు లేదు.

ఏ రకం పోస్టులు? ఎన్ని?

1. **గ్రాడ్యుయేట్ ట్రెయినీ (మైన్స్):** 13. బీఈ/ బీటెక్ ఇన్ మైనింగ్/ తత్సమాన పరీక్ష 60 శాతం మార్కులతో పాసవ్వాలి.
2. **జీటీ- మెకానికల్:** 5. 60 శాతం మార్కులతో బీఈ/ బీటెక్ (మెకానికల్) / తత్సమాన పరీక్ష ఉత్తీర్ణులు కావాలి.
3. **జీటీ- ఎలక్ట్రికల్:** 4. బీఈ/ బీటెక్ (ఎలక్ట్రికల్/ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్/ ఎలక్ట్రానిక్స్ అండ్ టెలికమ్యూనికేషన్/ పవర్ లేదా తత్సమాన పరీక్ష శాతం మార్కులతో పూర్తిచేయాలి.
4. **మేనేజ్‌మెంట్ ట్రెయినీ (జియాలజీ):** 1. జియాలజీ/ అప్లైడ్ జియాలజీలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ 60 శాతం మార్కులతో పాసవ్వాలి.
5. **గ్రాడ్యుయేట్ ట్రెయినీ (ప్రాస్పెక్):**
   ఎ) కెమికల్: 1 బీఈ/బీటెక్ ఇన్ కెమికల్ ఇంజినీరింగ్ లేదా తత్సమాన పరీక్ష 60 శాతం మార్కులతో పాసవ్వాలి.
   బి) మెటలర్జీ: 1. బీఈ/ బీటెక్ ఇన్ మెటలర్జికల్ ఇంజినీరింగ్ లేదా తత్సమాన పరీక్ష 60 శాతం మార్కులతో పూర్తిచేయాలి.
   సి) మినరల్ ప్రాసెసింగ్: 1. ఎంటెక్ ఇన్ మినరల్ ప్రాసెసింగ్ లేదా తత్సమాన పరీక్ష 60 శాతం మార్కులతో పాసవ్వాలి.
6. **ఎంటీ – మెటీరియల్స్:** 5. ఇంజినీరింగ్ డిగ్రీతోపాటు మెటీరియల్ మేనేజ్‌మెంట్‌లో ఎంబీఏ చేయాలి/ మెటీరియల్ మేనేజ్‌మెంట్‌లో పీజీ డిప్లొమా 60 శాతం మార్కులతో ఉత్తీర్ణులు కావాలి.
7. **ఎంటీ– కాంట్రాక్ట్ మేనేజ్‌మెంట్:** 1. ఇంజినీరింగ్ డిగ్రీ, ఎంబీఏ ఇన్ ఫైనాన్స్/ మెటీరియల్స్ మేనేజ్‌మెంట్ లేదా ఫైనాన్స్/ మెటీరియల్స్ మేనేజ్‌మెంట్‌లో పీజీ డిప్లొమా 60 శాతం మార్కులతో పాసవ్వాలి.
8. **ఎంటీ – పర్సనల్/ వెల్ఫేర్:** 5. లేబర్ వెల్ఫేర్, పర్సనల్ మేనేజ్‌మెంట్ స్పెషలైజేషన్‌తో సోషల్ వర్క్‌లో పీజీ 60 శాతం మార్కులతో పూర్తిచేయాలి. లేదా పర్సనల్ మేనేజ్‌మెంట్/ హెచ్ ఆర్/ హెచ్ఆర్‌డీ ఎంబీఏ 60 శాతం మార్కులతో ఉత్తీర్ణులు కావాలి. లా గ్రాడ్యుయేట్లకు ప్రాధాన్యమిస్తారు.
9. **మేనేజ్‌మెంట్ ట్రెయినీ (ఫైనాన్స్ అండ్ అకౌంట్స్):** 5. సీఏ/ ఐసీడబ్ల్యూఏ/ సీఎంఏ పూర్తిచేయాలి.
10. **మేనేజర్ (సర్వే):** 2. డిగ్రీ, డిప్లొమా ఇన్ మైనింగ్ అండ్ మైన్ సర్వేయింగ్/ డిప్లొమా ఇన్ సివిల్ ఇంజినీరింగ్ 60 శాతం మార్కులతో పాసవ్వాలి. సర్వేయర్స్ సర్టిఫికెట్ ఆఫ్ కాంపిటెన్సీ, 2 ఏళ్ల పని అనుభవం ఉండాలి. లేదా మైనింగ్ అండ్ మైన్ సర్వేయింగ్ డిప్లొమా 60 శాతం మార్కులతో పాసై 4 ఏళ్ల పని అనుభవం ఉండాలి.

పరీక్ష.. ఇంటర్వ్యూ

- కంప్యూటర్ ఆధారిత పరీక్ష (సీబీటీ)లో ఆబ్జెక్టివ్ టైప్ ప్రశ్నలు 85 మార్కులకు ఉంటాయి. ప్రశ్నపత్రంలో రెండు పార్టులు. పార్ట్-1లో జనరల్ నాలెడ్జ్ - 10 మార్కులు, రీజనింగ్ - 10 మార్కులు, జనరల్ ఇంగ్లిష్ - 10 మార్కులు.
- పార్ట్-2లో సబ్జెక్టులకు సంబంధించిన ప్రశ్నలు 55 మార్కులకు ఉంటాయి. ప్రశ్నపత్రం హిందీ, ఇంగ్లిష్ భాషల్లో ఉంటుంది. పరీక్ష వ్యవధి 90 నిమిషాలు.
- జనరల్/ ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులు ప్రతి పార్ట్‌లోనూ 50 శాతం మార్కులు, ఎస్సీ/ ఎస్టీ/ పీడబ్ల్యూబీడీ/ ఓబీసీ (ఎన్‌సీఎల్) అభ్యర్థులు 40 శాతం మార్కులు సాధించాలి.
- సీబీటీలో ప్రతిభ చూపిన అభ్యర్థులను 1:6 నిష్పత్తిలో ఇంటర్వ్యూకు ఎంపిక చేస్తారు.
- ఇంటర్వ్యూకు అర్హత సాధించినవారి వివరాలను వెబ్‌సైట్‌లో ప్రకటిస్తారు. ఇంటర్వ్యూ సమయం, తేదీ, వేదికలను అభ్యర్థుల ఈమెయిల్ ఐడీకి తెలియజేస్తారు. ఇంటర్వ్యూకు 15 మార్కులు కేటాయించారు. ఇంటర్వ్యూల సమయంలో విద్యార్హతలు, అనుభవానికి సంబంధించిన ధ్రువపత్రాలను పరిశీలిస్తారు. ఒకరు ఒక పోస్టుకు మాత్రమే దరఖాస్తు చేయాలి.
- సీబీటీ, ఇంటర్వ్యూల్లో ప్రతిభ చూపిన అభ్యర్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి తుది ఎంపిక చేస్తారు.

సన్నద్ధత

- సబ్జెక్టు సంబంధిత అంశాలకు 55 మార్కులు కేటాయించారు. ఈ ప్రశ్నలకు సరైన జవాబులు గుర్తిస్తే ఎక్కువ మార్కులను సంపాదించవచ్చు. అందుకని సబ్జెక్టులపై పట్టు సంపాదించాలి.
- సబ్జెక్టులవారీగా ముఖ్యాంశాలను పునశ్చరణ చేసుకోవాలి.
- జనరల్ నాలెడ్జ్, రీజనింగ్, జనరల్ ఇంగ్లిష్‌ల కోసం బ్యాంకు, ఆర్ఆర్‌బీ పరీక్షల పాత ప్రశ్నపత్రాలను సాధన చేస్తే మార్కులు సులువుగా పొందవచ్చు.

పరీక్ష కేంద్రాలు: దరఖాస్తులో తెలిపిన పరీక్ష కేంద్రాల నుంచి రెండింటిని ఎంచుకోవాలి. తెలుగు రాష్ట్రాల్లో పరీక్ష కేంద్రం హైదరాబాద్‌లో మాత్రమే ఉంది.

ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 21.03.2024

వెబ్‌సైట్: www.moil.nic.in

అదనపు సబ్జెక్టు చదివే వీలుందా?

**అంబేడ్